



బతుకమ్మలతో యువతులు

ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు పూర్తి చేయాలి

కరీంనగర్, అక్టోబర్ 8 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల్లో పాల్గొనేందుకు నవంబరు 6లోగా అర్హులైనవారి పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వి సుదర్శన్‌రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల నిర్వహణకు ఓటరు జాబితా రూపకల్పన నిబంధన మేరకు పక్కాగా ఉండాలని సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి ఆయన ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితా రూపకల్పనపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి మెదక్, నిజామా బాద్, ఆదిలా బాద్, కరీంనగర్ జిల్లాల ఉపా ధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మె ల్సీ స్థానాలు, వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అవుతున్నాయన్నారు. ఈ స్థానాల ఎన్నికల నిర్వహణకు ఓటరు జాబితాను నిబంధనల మేరకు రూపొందించాలని ఆదేశించారు. ఓటరు నిబంధనల ప్రకారం ఎమ్మెల్సీ స్థానాలు, ఓటరు నమోదుపై అక్టోబరు 16, 25 తేదీల్లో దినపత్రికల్లో నోటీసు జారీ చేయాలని సూచించారు. గతంలో ఓటరు జాబితాలో పేర్లు ఉన్న వ్యక్తులు కూడా తప్పనిసరిగా ఉపాధ్యాయులు ఫారం-19, పట్టభద్రులు ఫారం-18లో వివరాలను పూర్తి చేసి నవంబరు 6లోగా నమోదు చేయించుకావాలని అన్నారు. నవంబరుకు ముందు ఆరు సంవత్సరాల్లో కనీసం మూడు సంవత్సరాలపాటు సెకండరీ స్కూల్ కంటే తక్కువ స్థాయి కాకుండా విద్యాబోధనలో ఉన్న ఉపాధ్యాయులు, నవంబర్‌కు మూడు సంవత్సరాల క్రితం నాటికి డిగ్రీ లేదా సమాన స్థాయి విద్యపూర్తి చేసుకున్న పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేయ డానికి అర్హులని తెలిపారు. అర్హులైన ఉపాధ్యాయులు, పట్టభద్రులు తమ దరఖాస్తులను అవసరమైన సర్టిఫికెట్లను జతచేస్తూ ఫారాలను తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయంలో మ్యానువల్‌గా లేదా ceotelangana.nic.in వెబ్ సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఉపాధ్యా యులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు నవంబరు 23న డ్రాఫ్ట్ ఓటరు జాబితా, డిసెంబరు 9లోపు డ్రాఫ్ట్ జాబితాపై అభ్యంతరాల స్వీ కరణ, డిసెంబరు 25లోపు అభ్యంతరాలను పరిశీలించి డిసెంబర్ 30న తుది ఓటరు జాబితాను ప్రచురించాల్సి ఉంటుందని కలెక్టర్లకు సూ చిం చారు. ఎమ్మె ల్సీ ఎన్నికల ఓటరు నమోదు గడువుపై విస్తృతంగా ప్రచా రం కల్పిం చాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ పమేలా సత్పతి, అద నపు కలెక్టర్ లక్ష్మికిరణ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేశ్‌బాబు పాల్గొన్నారు.



బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..

- బొమ్మకల్ గ్రామంలో వైభవంగా సద్దుల బతుకమ్మ
- పలు గ్రామాల్లో సందడి



బొమ్మకల్ చౌరస్తాలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

కరీంనగర్ రూరల్, అక్టోబరు 8: కరీంనగర్ మండలం బొమ్మకల్ గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలు మంగళవారం వైభవంగా జరిగాయి. బొమ్మకల్ గ్రామంలో సద్దుల బతుకమ్మను ఏడు రోజులకు జరుపుకోవడం ఆనవాయితీ. ఉదయం నుంచే బతుకమ్మ పేర్చడంలో నిమగ్నమైన మహిళలు విభిన్న రూపాల్లో అందమైన బతుకమ్మలను పేర్చి వీధుల్లోకి ఆలయాల వద్ద తీసుకువచ్చి బతుకమ్మ ఆడి మురిసిపోయారు. ఆలయాల ప్రాంగణాల్లో, వీధులు, కూడళ్ల వద్ద మహిళల బతుకమ్మ ఆటలతో సందడి నెలకొంది. నూతన వస్త్రాలు, నగలు ధరించి ఒక్కచోటగా చేరి పాటలు పాడుతూ వీడ్కోలు పలికారు. ప్రాంగణాల్లో అందమైన రంగవల్లికలు తీర్చిదిద్దారు. వివిధ ఆకృతుల్లో తయారు చేసిన బతుకమ్మలు మహిళల కళాభిరుచిని చాటి చెప్పాయి. వివిధ ప్రాంతాల్లో తనివితీరా బతుకమ్మ ఆడిన తరువాత మహిళలు బతుకమ్మలను ఎత్తుకుని నిమజ్జనం చేశారు. బొమ్మకల్ గ్రామ శివారులోని చెరువు వద్ద తదితర నిమజ్జన ప్రదేశం మహిళలతో కిటకిటలాడాయి. నిమజ్జన ప్రదేశాల వద్ద లైటింగ్, బారికేడ్ల వ్యవస్థ ఏర్పాటు చేశారు. అనంతరం సత్తు పిండిని పంచుకున్నారు. ఈ వేడుకల్లో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజక వర్గ ఇన్‌చార్జి పురమల్ల శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాంరెడ్డి రాంరెడ్డి, మాజీ జడ్పీటీసీ పురమల్ల లలిత, ఎంపీడీవో సంజీవరావు, ఎంపీవో జగన్మోహన్‌రెడ్డి, తహసీల్దార్ సీహెచ్ రాజు, ఆర్ఐ వాస్తవిక్, గ్రామ కార్యదర్శి హిదాయతుల్లా, నాయకులు వరాల శ్రీనివాస్, పెద్ది లక్ష్మణ్ పాల్గొన్నారు.

మానకొండూర్‌లో...

మానకొండూర్: మండలంలోని మానకొండూర్, శ్రీనివాస్‌నగర్, రాఘవాపూర్, తోటకుంటపల్లి గ్రామాల్లో మంగళవారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుంచి వివిధ రకాల పూల రంగులతో బతుకమ్మలను పేర్చి మహిళలందరు ఒక చోట పెట్టి బతుకమ్మ పాటలు పాడారు. అనంతరం ఆయా గ్రామాల్లోని చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

ఆసిఫ్‌నగర్‌లో..

భగత్‌నగర్: కొత్తపల్లి మండలంలోని ఆసిఫ్‌నగర్‌లో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ప్రాంతంలో ఏడు రోజులకే సద్దుల బతుకమ్మ పండుగ నిర్వహించే ఆనవాయితీని కొనసాగించారు. ఆసిఫ్‌నగర్‌లోని కూడళ్లను సుందరంగా అలంకరించి తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలు పెద్దఎత్తున బతుకమ్మ ఆట పాటలతో అలరించారు. బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పాల్గొన్నారు. కొత్తపల్లి మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలతమహేష్ బతుకమ్మను పేర్చి కుటుంబ సభ్యులు, గ్రామస్థులతో కలిసి బతుకమ్మ ఆడారు.



మానకొండూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



కరీంనగర్ మండలం ఆసిఫ్ నగర్ బతుకమ్మ వేడుకల్లో కొత్తపల్లి మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలతమహేష్



బొమ్మకల్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ

- ఉమ్మడి జిల్లాలో 355 మంది రైతులకు రూ. 25.54 లక్షలు మంజూరు
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

కరీంనగర్, అక్టోబర్ 8 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఆగస్టు చివరి నుంచి సెప్టెంబరు మొదటివారంలో కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు పదివేల రూపాయల చొప్పున ఇన్‌పుట్ సబ్సిడీని విడుదల చేసింది. ఏడు రోజులపాటు కురిసిన భారీవర్షాలకు ఉమ్మడి జిల్లా పరిధిలో 253 ఎకరాల్లో రైతులు పంట నష్టపోయారని వ్యవసాయశాఖ గుర్తించింది. కరీంనగర్ జిల్లాలో 18 మంది రైతులకు చెందిన 19.23 ఎకరాలకు 1,95,750 రూపాయలు, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 119 మంది రైతులకు చెందిన 49.37 ఎకరాలకు 4,99,250, జగిత్యాల జిల్లాలో 136 మంది రైతులకు చెందిన 77.01 ఎకరాలకు 7,70,250, పెద్దపల్లి జిల్లాలో 82 మంది రైతులకు చెందిన 108.36 ఎకరాలకు 10,89,000 రూపాయల ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరైంది. ఉమ్మడి జిల్లా పరిధిలో 355 మంది రైతులకు చెందిన 253.97 ఎకరాల్లో పంట నష్టపోయినందుకుగాను 25,54,250 రూపాయల ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరైంది.

మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

శంకరపట్నం, అక్టోబరు 8: మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని, అనారోగ్య సమస్యలు ఏమైనా ఉంటే తక్షణమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని జిల్లా వైద్య శాఖాధికారి డాక్టర్ సుజాత అన్నారు. మంగళవారం శంకరపట్నం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ, ఫార్మసీ రిజిస్టర్లను, ఆస్పత్రి రికార్డులను పరిశీలించారు. సిబ్బంది విధిగా యాప్రాన్స్ ధరించాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంలోని పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం గ్రామసభలు, గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్య మహిళా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సేవలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఏదైనా అనారోగ్య సమస్య ఉంటే ప్రజలు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సేవలు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో చందు, మండల వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్ పాల్గొన్నారు.

భారతీం.. సుప్రసన్నాం

- నేడు మూలా నక్షత్రం... సరస్వతీ అలంకారం
- మూడు సరస్వతీ ఆలయాలు, పలు మండపాల్లో పూజలకు ఏర్పాట్లు

కరీంనగర్ కల్చరల్, అక్టోబరు 8: శరన్నవరాత్రుల్లో భాగంగా మూలా నక్షత్రం సందర్భంగా బుధవారం దుర్గాదేవి సరస్వతీమాతగా దర్శనమివ్వ నుంది. సరస్వతీ మాతను పుస్తకాది రూపాల్లో పూజిస్తే సకల శుభాలు కలుగుతాయి మూలా నక్షత్రం సందర్భంగా పలు ఆలయాలు, మండపాల్లో ప్రత్యేక పూజలతో పాటు అలంకారాలను, ఘనంగా నిర్వహించనున్నారు. నగ రంలో సరస్వతీమాత కొలువైన మూడు ఆలయాల్లో దుర్గామాతకు సరస్వతీ మాత రూపంలో విశేష పూజలు జరుపనున్నారు. విద్యార్థులతో పూజలు, పల్లకీ సేవలు, హోమాలు నిర్వహించనున్నారు. చైతన్యపురి మహాశక్తి ఆలయం, బొమ్మకల్ రోడ్ యజ్ఞవరాహస్వామి దేవాలయంలోని వసుధాలక్ష్మీ, వరదుర్గా సమేత వాగ్వాదినీ మహాసరస్వతి అమ్మవారి ఆలయం, గాయత్రీనగర్ గణేశ శారదా శంకరాలయాల్లో ఏర్పాట్లు పూర్తయ్యాయి. భక్తులు ఆయా ఆలయాల్లో అమ్మవారిని దర్శించి మొక్కులు చెల్లించుకోనున్నారు. అన్ని దేవాలయాల్లో, మంటపాల్లో అర్చనలు, అభిషేకాలు, గణేశ, శారదా హవనాలను జరపనున్నారు. నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.



మహాశక్తి ఆలయంలో అమ్మవారి పూజల్లో పాల్గొన్న కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు, అధికారులు



మహాశక్తి ఆలయంలో కొలువైన సరస్వతీ మాత



యజ్ఞవరాహక్షేత్రంలో వాగ్వాదినీ మహాసరస్వతీ అమ్మవారు



గాయత్రీనగర్ గణేశ శారదా శంకరాలయంలో కొలువైన శారదామాత

అమ్మవార్లను దర్శించుకున్న కలెక్టర్, అధికారులు

జిల్లాకేంద్రంలోని మహాశక్తి ఆలయంలోని అమ్మవార్లను కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తన తోటి అధికారులతో కలిసి పూజలు చేశారు. అర్చకులు శేష వస్త్రాలు, ప్రసాదం, ఆశీస్సులందజేశారు. కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్లు లక్ష్మీకిరణ్, ప్రఫుల్‌దేశాయ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, ఆర్డీవో మహేశ్వర్ ఉన్నారు.

సైదాపూర్ మండలంలో కేంద్ర బృందం పర్యటన



సర్వాయిపేటలో సర్వాయి పాపన్న కోటను పరిశీలిస్తున్న సెంట్రల్ టీం

సైదాపూర్, అక్టోబరు 8: మండలంలోని రాములపల్లి, సర్వాయిపేట గ్రామాల్లో కేంద్ర బృందం (నేషనల్ లెవల్ మానిటరింగ్ టీం) మంగళవారం పర్యటించింది. బృందం సభ్యులు కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, ఉపాధిహామీ పనులను పరిశీలించారు. అనంతరం పింఛనుదారులతో మాట్లాడారు. సర్వాయి పేటలో సర్వాయి పాపన్న కోట, సర్వాయి చెరువుతోపాటు ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల నిర్వహణపై అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది. పనుల అవకతవకలపై అధికారులను, ఫీల్డ్ అసిస్టెంట్లను మందలించినట్లు సమాచారం. కార్యక్రమంలో ఎన్‌ఎంటీం సభ్యులు అఖిల్ రాజేష్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పోరండ్ల కృష్ణ, వెంకటేశ్వర్‌రెడ్డి, ఏపీవో సత్యనారాయణ, స్వచ్ఛ భారత్ టీం మెంబర్ రమేష్, ఎంపీడీవో బి యాదగిరి, ఏపీవో రాణి, ఎంపీవో బషీరొద్దీన్, టీఏలు మధు, అశోక్, డీపీఎం రవీందర్, ఏపీఎం కుమారస్వామి పాల్గొన్నారు.

ఎల్‌ఎండీ నుంచి కొనసాగుతున్న నీటి విడుదల



ఎల్‌ఎండీ గేట్ల నుంచి దిగువకు వెళ్తున్న నీరు

తిమ్మాపూర్, అక్టోబరు 8: కరీంనగర్ పరిధిలోని దిగువ మానేరు జలాశయంలోకి మిడ్‌మానేరు నుంచి వస్తున్న ఇన్‌ఫ్లో సోమవారం కొద్దిగా తగ్గింది. సోమవారం ఉదయం వరకు 10,200 క్యూసెక్కుల నీరు వస్తుండగా, సాయంత్రానికి 6,390 క్యూసెక్కులకు తగ్గింది. ఎల్‌ఎండీ రెండు గేట్ల నుంచి ఐదు వేల క్యూసెక్కులు, కాకతీయ కాలువ ద్వారా ఐదు వేల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేసిన అధికారులు సోమవారం సాయంత్రానికి తగ్గించారు. ప్రస్తుతం గేట్ల నుంచి నాలుగు వేలు, కాకతీయ కాలువ నుంచి నాలుగు వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఎల్‌ఎండీ పూర్తిస్థాయి సామర్థ్యం 24.034 టీఎంసీలకు ప్రస్తుతం 24.034 టీఎంసీల నీరు నిల్వ ఉంది. మోయతుమ్మెద వాగు నుంచి 200 క్యూసెక్కులు, మిడ్‌మానేరు నుంచి 6,390, మొత్తం 6,590 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. 8,280 క్యూసెక్కులు ఔట్‌ఫ్లో ఉన్నట్లు నీటి పారుదల శాఖ అధికారులు తెలిపారు.

"DAAVUDI" SONG HAS BEEN ADDED IN THEATERS WATCH @ENJOY

విజయవంతమైన 2వ వారం

DEVARA THANDAVAM



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.15,9.45

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.30
SVC శ్రీలక్ష్మి/ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.45,6.15,10.00
SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.45,6.30,10.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00,11.30,1.10,1.30,4.20,5.15,7.30,10.20,10.40 4DX: 2.20,8.10
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.05,10.20,12.25,12.50,3.50,4.10,6.50,7.10,10.30,10.40
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00,11.15,2.50,6.25,7.25,10.00,11.00
ఎం.పి మాల్ - కాచిగూడ 10.45,11.45,2.20,5.55,6.55,9.30
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.45,11.15,12.15,2.20,2.50,3.50,5.55,6.25,7.25,9.30,10.00,11.00
నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.15,12.05,2.50,3.40,6.25,7.15,10.00,10.50
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.30,1.00,4.10,7.00,7.40,11.10
సినిమాస్ - బాలానగర్ 9.30,1.00,4.10,7.10,7.40,11.10
సినిమాస్ - చందానగర్ 9.30,1.00,4.10,7.10,7.40,11.10
సినీటౌన్ - మియాపూర్ 10.00,12.00,3.30,7.00,10.30

పివిఆర్ సినిమాస్ - మూసారాంబాగ్ 9.10,12.45,7.15,7.25,4.35,10.40,11.00
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 9.00,12.35,4.15,7.05,7.25,10.40
అట్రియమ్ - గచ్చిబౌలి 10.05,12.15,1.40,3.50,4.20,7.45,10.35,11.20
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి 9.00,12.35,4.15,7.05,7.25,11.00
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 11.15,11.55,2.50,3.30,6.25,7.05,10.00,10.40
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.00,1.25,4.25,7.10,10.35
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.05,1.25,4.00,4.30,7.30,10.45
ఏషియన్ రాధిక - కాప్రా 10.15,1.00,4.15,7.30,10.30
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.15,1.00,4.15,7.30,10.30
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.05,1.25,4.30,7.30,10.45
లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.15,6.15,9.30
మూవీమ్యాక్స్ - మౌలాలి 9.30,11.00,12.00,1.00,3.30,4.30,6.00,7.00,8.00,9.30,10.30,11.00
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.05,1.15,1.25,4.30,7.30,10.45
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 9.00,10.10,10.15,12.30,1.35,4.10,4.25,7.10,7.30,7.45,10.35,10.55,11.15

తారకరామ 70 - కాచిగూడ 11.00,2.15,6.00,9.15
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 10.30,11.30,2.15,6.00,9.45
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.45,6.15,9.45
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.00,2.30,6.15,9.45
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30
రామకృష్ణ 35ఎంఎం - అబిడ్స్ 11.00,2.30,6.00,9.30
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.45,6.30,10.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,11.05,2.45,2.50,6.30,6.35,10.10,10.15
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 10.45,2.30,6.00,9.30
తాట్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 10.45,2.00,5.45,9.15
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం 10.45,2.15,5.45,9.15
రంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.15,6.00,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.30,6.00,9.30
గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ 11.00,2.30,6.00,9.30
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం 11.00,2.30,6.00,9.30
ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.15,6.00,9.15
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 10.45,2.30,6.15,10.00
వైజయంతి 70 ఎ/సి - నాచారం 10.45,2.00,5.45,9.15
సాయిరంగ 70 - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 10.45,2.00,5.45,9.00
BR హైటెక్ - మాదాపూర్ 10.45,2.30,6.15,10.00
విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.20,6.00,9.20
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.00,2.30,6.00,9.30
విమల్ 70 ఎ/సి - బాలానగర్ 11.20,3.00,6.40,10.20
శ్రీకృష్ణ 70ఎంఎం - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
జగదాంబ 70ఎంఎం - ఘట్‌కేసర్ 11.20,3.00,6.40,10.20
మెట్రో 70 ఎ/సి - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
శ్రీసాయిపూజా 70 - సూరారం 11.15,2.45,6.00,9.15
శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.30
శ్రీ కృష్ణ 70 ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట 10.45,2.15,5.45,9.15
సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.15,2.15,6.15,9.15
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 10.45,2.15,6.00,9.45
రాఘవేంద్ర 70 - జీడీనగర్ 11.30,2.30,6.30,9.30
వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.30,6.00,9.30

హిందీ వర్షన్

వెంకటరమణపద్మావతి - కాచిగూడ 6.30,10.15
రామకృష్ణ 70 - అబిడ్స్ 11.15,2.30,6.00,9.15
సెన్సేషన్ సన్‌షైన్ 70 - ఖైరతాబాద్ 3.00pm
సాయిరాజ - ముషీరాబాద్ 11.00,2.30,6.00,9.30
పివిఆర్ - మూసారాంబాగ్ 4.20pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.40,6.10
ఎం.పి మాల్ - కాచిగూడ 3.20,10.30
సినీపోలిస్ మంత్రామాల్ - అత్తాపూర్ 9.45,1.00,4.25,7.50,11.15
సుధా - శాలిబండ 9.45,1.00,4.25,7.50,11.15
మూవీటైమ్ - అమీర్‌పేట 4.00pm
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 4.30pm

"DAAVUDI" SONG HAS BEEN ADDED IN THEATERS WATCH @ENJOY

విజయవంతమైన 2వ వారం

MASS JATHARA



వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
ఎస్2 ఎ/సి - వరంగల్
అమృత 70 - హన్మకొండ
శ్రీదేవి - హన్మకొండ
సూర్య క.మం. - మహబూబాబాద్
దేవి 70 - జనగాం
భవాని 70 - కాజీపేట్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
తిరుమల ఎ/సి - ములుగు
విబికె మూవీమ్యాక్స్ - చేర్యాల
సూర్య క.మం. - నెక్కొండ
తిరుమల 70 - పాలకుర్తి
నారాయణ 70 - హసన్‌పర్తి
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
మోహన్ ఎ/సి - కె.సముద్రం
జయ డీలక్స్ - పరకాల
భారతీయ - వర్ధన్నపేట్
వెంకటేశ్వర - ఏటూరినగరం

ఖమ్మం
శ్రీతిరుమల - ఖమ్మం
పూర్ణ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సత్యభాస్కర్ - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
లక్ష్మీశ్రీనివాస 70 - మధిర
లక్ష్మీశ్రీనివాస - అశ్వరావుపేట
రఘు పి.పా - చెర్ల
వాసవి 70 - వైరా
బాలాజీ - దమ్మపేట్
శ్రీదుర్గ 70 - బోనకల్
వెంకటరమణ - తల్లాడ
లక్ష్మి సినీప్లెక్స్ - కల్లూరు
సాయిబాలాజీ - నేలకొండపల్లి

కరీంనగర్
మమత - కరీంనగర్
ప్రతిమ - కరీంనగర్
శ్రీనివాస - కరీంనగర్
శ్రీనివాస - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్ల
సంగీత ఎ/సి - పెద్దపల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
శ్రీరామ సినిమాస్ - సుల్తానాబాద్
SR శ్రీనివాస - మంథని
లక్ష్మి 70ఎంఎం - మెట్‌పల్లి
అన్నపూర్ణ - హుజురాబాద్
అన్నపూర్ణ 70 - జమ్మికుంట

శివరామకృష్ణ - వేములవాడ
VKM మూవీమ్యాక్స్ - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
రాజశ్రీ సినిమా - రాయికల్

నిజామాబాద్
లలిత మహల్ - నిజామాబాద్
గీత - నిజామాబాద్
వేణు - నిజామాబాద్
సినిమాస్ - ఆర్మూర్
వి.శాంతి - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
బృందావన్ - ఆర్మూర్
పరమేశ్వర - బిచుకుంద
సుదర్శన్ - భీంగల్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి 70 - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ టాకీస్ - నందిపేట
రాంప్రతాప్ - నాగిరెడ్డిపేట్

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
రామకృష్ణ - షాద్‌నగర్
శ్రీనివాస 70 - వనపర్తి
మల్టీప్లెక్స్ - గద్వాల్
మనోహర్ - నారాయణపేట్
శ్రీనివాస 70 - జడ్చర్ల
శ్రీసాయిరాం - అచ్చంపేట్
రవి 70 - నాగర్‌కర్నూలు
పరమేశ్వరి - కొత్తకోట
పార్థసారథి - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజా
వెంకటరామ - మక్తల్
వెంకటేశ్వర - పెబ్బేరు
వెంకటేశ్వర - కొల్లాపూర్
రాఘవేంద్ర - దేవరకద్ర
వెంకటేశ్వర - ఆమనగల్
శ్రీనివాస - కడ్తాల్
వనయాంబ - ముక్తిపాడ్

నల్గొండ
నటరాజ్ - నల్గొండ
రాఘవ - మిర్యాలగూడ
విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
శ్రీనివాస - కోదాడ
GHR కాంప్లెక్స్ - కోదాడ
విష్ణురాం సినిమాస్ - కోదాడ
నవ్య ఎ/సి - సూర్యాపేట
తిరుమల - సూర్యాపేట
వసుంధర - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ

శ్రీనివాస - చౌటుప్పల్
అచ్చిరెడ్డి 70 - హాలియా
వెంకటేశ్వర - తిరుమలగిరి
సుజన 70 - చిట్యాల
వెంకటేశ్వర - వలిగొండ
లక్ష్మి - యాదగిరిగుట్ట
లక్ష్మి 70ఎంఎం - మాల్
వెంకటరమణ - నేరేడుచర్ల
MRR సాయిరాం - పోచంపల్లి
సత్యనారాయణ - చండూర్
పద్మావతి పి.పా - దామరచర్ల
తారా సినిమా - మోత్కూర్

ఆదిలాబాద్
నటరాజ్ - ఆదిలాబాద్
జెమిని - మంచిర్యాల
శ్రీనివాస - మంచిర్యాల
తిరుమల - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
మహానంది - లక్సెట్టిపేట
రాఘవేంద్ర - జెన్నారం
శ్రీనివాస్ - చెన్నూర్
పిక్చర్‌హౌస్ - ఆసిఫాబాద్

మెదక్
సినీమ్యాక్స్ 70 - మెదక్
బాలాజీ - సిద్దిపేట
సితార 70 - సంగారెడ్డి
మహేశ్వరి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ ఎ/సి - గజ్వేల్
సాయి డీలక్స్ - నర్సాపూర్
వెంకటేశ్వర - నారాయణఖేడ్
వెంకటేశ్వర - తూప్రాన్
శ్రీనివాస ఎ/సి - దుబ్బాక

రంగారెడ్డి
తిరుమల - తాండూరు
సినీమ్యాక్స్ - వికారాబాద్
శ్రీ భవాని - పరిగి
వెంకటేశ్వర - చేవెళ్ళ
సాయిబాబా 70 - శంకర్‌పల్లి

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
మీరజ్ సినిమాస్ - రాయచూర్
చంద్రహాస్ - గంగావతి
కూడలి సంగమేశ్వర - సింధనూర్
శివ 70 ఎ/సి - కొప్పల్
లక్ష్మి 70ఎంఎం - కర్టగి
లక్ష్మి పి.పా - దేశాయిక్యాంప్
భరత్ ఎ/సి - దేవదుర్గ
విజయ్ ఎ/సి - మస్కి
మారుతి ఎ/సి - కుస్టిగి
అపర్ణ 70 - మాన్వి
ఎంపైర్ థియేటర్ - లింగ్‌సూర్

విజయదశమి శుభాకాంక్షలతో
ఈనెల 11న బ్రహ్మాండమైన విడుదల



భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
తాట్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ
టివోలి - సికింద్రాబాద్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ సినిమాస్ - మూసారాంబాగ్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
PVR అట్రియమ్ - గచ్చిబౌలి
PVR ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
NOX ఎం.పి మాల్ - కాచిగూడ
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

రామ్ 70 ఎ/సి - వరంగల్
శ్రీదేవి - హన్మకొండ
కృష్ణ క.మం - జనగాం
సాయిరాం - ఖమ్మం
సాయికృష్ణ - కరీంనగర్
SVC ప్రతిమ - కరీంనగర్
శ్రీనివాస - కరీంనగర్
ఎస్ఆర్ శ్రీనివాస - మంథని
శ్రీరామ్ శ్రీనివాస - సుల్తానాబాద్
నటరాజ్ 70 - నిజామాబాద్
గీత - నిజామాబాద్
వేణు - నిజామాబాద్
సినిమాస్ - ఆర్మూర్
బృందావన్ 70 - ఆర్మూర్
SVC జెమిని - మంచిర్యాల
SVC మల్టీప్లెక్స్ - గద్వాల్
శ్రీనివాస - మహబూబ్‌నగర్
పరమేశ్వరి - షాద్‌నగర్
హరిహర - జమ్మికుంట
రామకృష్ణ - నాగర్‌కర్నూల్
శ్రీనివాస 70 - సిద్దిపేట
భువనేశ్వరి 70 - ఐజా
సీతారామ 70 - ఇల్లందు
వెంకటేశ్వర - మిర్యాలగూడ
విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
శాంతమహల్ - తాండూర్
వెంకటేశ్వర 70 - కోదాడ
విష్ణురాం సినిమాస్ - కోదాడ

విజయదశమి శుభాకాంక్షలతో
ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

భ్రమరాంబ/మల్లికార్జున కాంప్లెక్స్ - కూకట్‌పల్లి
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్

లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
తాట్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
టివోలి - సికింద్రాబాద్
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
PVR అట్రియమ్ - గచ్చిబౌలి
PVR ఎస్2 సోమ - మల్లాపూర్
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
NOX ఎం.పి మాల్ - కాచిగూడ
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

జెమిని కాంప్లెక్స్ - వరంగల్
వినోద 70 ఎంఎం - ఖమ్మం
SVC ప్రతిమ - కరీంనగర్
రాజా డీలక్స్ - కరీంనగర్
తిరుమల - మహబూబ్‌నగర్
PVR వేణుమాల్ - నిజామాబాద్
తిరుమల - సూర్యాపేట
శ్రీదేవి 70 - హన్మకొండ
విష్ణురాం సినిమాస్ - కోదాడ
విట్రో సినీప్లెక్స్ - మిర్యాలగూడ
SVC జెమిని - మంచిర్యాల
SVC మల్టీప్లెక్స్ - గద్వాల్
PVR సినిమాస్ - ఆర్మూరు
మీరజ్ సినిమాస్ - రాయచూర్
మరియు మీ అభిమాన థియేటర్లలో

విజయదశమి శుభాకాంక్షలతో
రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మల్లికార్జున - కూకట్‌పల్లి (ఒక రోజు మాత్రమే) 7.30,11.15,2.30,6.15,9.45
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 7.45am
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
ఇంద్రనాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ 2.30,9.30
SVC శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్ 11.00,6.00
తారకరామ ఎ/సి - కాచిగూడ 11.00,2.15,6.00,9.15
శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 8.00am
మహాలక్ష్మి ఎ/సి - కొత్తపేట 11.15,2.30,6.15,9.30

GLOBAL CINEMAS RELEASE



ADVANCE BOOKINGS ARE NOW OPEN

మద్యానికి బానిసై ఒకరి ఆత్మహత్య

కొడిమ్యాల, అక్టోబరు 8 : మండలంలోని నాచుపల్లి గ్రామానికి చెందిన గోలి సదానందం(48)మద్యానికి బానిసై ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు సదానందం కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురై మద్యానికి బానిసయ్యాడు. మద్యం మత్తులో మంగళవారం సాయంత్రం ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సదానందం భార్య గోలి తార ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నివేశన స్థలాల ఎన్‌వోసీ కోసం జర్నలిస్టుల ధర్నా

● కేంద్ర మంత్రి, ఎమ్మెల్యే మద్దతు


మల్యాపూర్ నివేశన స్థలాల వద్ద ధర్నా చేస్తున్న జర్నలిస్టులు

● పట్టాలిచ్చిన చోటే డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టించి ఇవ్వాలి

పట్టాలు పొందిన జర్నలిస్టులకు అన్యాయం చేయవద్దని పట్టాలిచ్చిన స్థలాల్లోనే డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టించి ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్‌చేశారు. ఇచ్చిన పట్టాలను రద్దు చేస్తే సీపీఎం ఆధ్వర్యంలో జర్నలిస్టుల పక్షాన ముందుండి పోరాటం చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

భగత్‌నగర్, అక్టోబరు 8 : కొత్తపల్లి మండలంలోని మల్యాపూర్, చింత కుంట గ్రామాల్లో తమ పట్టాలకు ఎన్‌వోసీ ఇప్పించాలని కోరుతూ జర్నలిస్టులు ప్లాట్ల వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ సంవత్సరం క్రితం తమకు పట్టాలు ఇచ్చినా ఎన్‌వోసీ ఇవ్వకపోవడంతో నిరాశే మిగిలిందన్నారు. సోమవారం ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించేందుకు వెళితే అధికారులు ప్లాట్లు రద్దయ్యాయని అనడం తమను ఆందోళనకు గురి చేసిందన్నారు. కాలయాపన చేయకుండా తమకు కేటాయించిన ప్లాట్లకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులంతా అక్కడి నుంచి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు.


కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌తో మాట్లాడుతున్న జర్నలిస్టులు

ఈ విషయమై తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశానని జర్నలిస్టులకు కేటాయించిన ప్లాట్లు వారికి దక్కే వరకు అండగా ఉంటానని ఆయన అన్నారు. మాజీ మంత్రి గంగుల కమలా కర్‌ను కలిసిన జర్నలిస్టులకు ఆయన మద్దతు ప్రకటించారు. గత ప్రభుత్వం జర్నలిస్టులకు కేటాయించిన పట్టాలను ఏవిధంగా రద్దు చేస్తారన్నారని ప్రశ్నించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామని, న్యాయ పరంగా పోరాటం సాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

షాపింగ్‌మాల్స్‌లో లీగల్ మెట్రాలజీ అధికారుల తనిఖీలు

● 10 కేసులు నమోదు


షాపింగ్‌మాల్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న లీగల్ మెట్రాలజీ అధికారులు

కరీంనగర్ క్రైం, అక్టోబరు 8 : కరీంనగర్‌లోని పలు షాపింగ్‌మాల్స్‌లో తూనికలు కొలతల శాఖ అధికారులు మంగళవారం తనిఖీలు నిర్వహించి లీగల్ మెట్రాలజి యాక్టు నిబంధనలను అతిక్రమించిన మాల్స్‌పై కేసులు నమోదు చేశారు. లీగల్ మెట్రాలజీ కరీంనగర్ జోన్ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయసారథి ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ ఇన్‌స్పెక్టర్ భూలక్ష్మి తనిఖీలు నిర్వహించారు. కరీంనగర్‌లో సీఎంఆర్, చెన్నై సిల్క్స్, సౌత్‌ఇండియా షాపింగ్‌బాల్, మాంగళ్య సాపింగ్ మాల్స్‌పై 10 కేసులు నమోదు చేశామని ఏసీ విజయసారథి తెలిపారు. మాల్స్‌లోని రెడీమేడ్ షర్ట్స్, ఇతర వస్త్రాలపై తయారీ తేదీ, చిరునామా తదితర వివరాలు లేవని, బ్రాండెడ్ పేరుతో కొన్ని నకిలీ ప్రొడక్ట్స్ విక్రయాలు జరుగుతున్నట్లుగా తనిఖీల్లో వెల్లడైందని ఆయన తెలిపారు.

చైన్ స్నాచర్స్ అరెస్ట్

● 105 గ్రాముల బంగారం, బైక్‌లు స్వాధీనం

కరీంనగర్ క్రైం, అక్టోబరు 8: జల్సాలకు అలవాటు పడి మహిళల మెడలో బంగారు గొలుసులు దొంగిలిస్తున్న నిందితులను కరీంనగర్ రూరల్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి 105 తులాల బంగారు ఆభరణాలు, 2 బైక్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. నిందితులు కరీంనగర్ టౌన్, కరీంనగర్ రూరల్ మండలం సీతారాంపూర్, మెహర్‌నగర్, నగునూర్, వావిలాలపల్లి, గోపాల్‌పూర్, జ్యోతినగర్, తీగలగుట్టపల్లి శివారు ప్రాంతాల్లో ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న మహిళలను లక్ష్యంగా చేసుకొని బైక్‌లపై వెనుక వైపు నుంచి వచ్చి మహిళల మెడలోని బంగారు గొలుసులను తెంపుకుని పారిపోతుండేవారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మంగళవారం తీగలగుట్టపల్లి అమ్మగుడి చౌరస్తాలో కరీంనగర్ రూరల్ సీఐ ప్రదీప్‌కుమార్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టగా ముగ్గురు వ్యక్తులు ఎలబోతారంకు చెందిన ఎడవెల్లి దీపక్, ఎడవెల్లి చందులు అనుమానాస్పదంగా బైక్‌లపై తచ్చాడుతుండగా అదుపులోకి తీసుకుని


నిందితులను అరెస్టు చూపుతున్న కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ

విచారించగా నేరాలను అంగీకరించారు. నిందితులు ఇచ్చిన సమాచారంతో దొంగలించిన బంగారాన్ని కొనుగోలు చేసిన బంగారం వ్యాపారి వెల్గటూర్ మండలం సంకెనపల్లికి చెందిన సింహరాజు నరేష్‌లను పోలీసులు అరెస్టు చేశారు. కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, కరీంనగర్ టౌన్ ఠాణాలలో ఇద్దరు నిందితులపై ఏడు చెయిన్ స్నాచింగ్ కేసులు నమోదయ్యాయని ఏసీపీ వెంటకరమణ తెలిపారు. నిందితులను పట్టుకోవటంలో కీలకంగా పనిచేసిన సీఐ ప్రదీప్‌కుమార్, ఎస్‌ఐ లక్ష్మారెడ్డి, ఏఎస్‌ఐ రాజయ్య, హెడ్ కానిస్టేబుల్ సలాఉద్దీన్, మీసాల రమేష్, కానిస్టేబుళ్ల దయానంద్, కనకయ్య, శ్రీనులను ఏసీపీ అభినందించారు.

ఎవరూ లేని ఇంట్లో చోరీకి యత్నం

● దొంగలను పట్టుకున్న గ్రామస్థులు

సుల్తానాబాద్, అక్టోబర్ 8: ఇనుప సామానులు కొనే నెపంతో గ్రామంలో తిరుగుతున్న మహిళలు ఎవరూ లేని ఇంట్లో జొరబడి చోరీకి యత్నించారు. పక్కింటి వ్యక్తి అప్రమత్తమై గ్రామస్తులకు సమాచారం ఇచ్చి దొంగలను పట్టుకున్నారు. వారిలో ఓ వ్యక్తి పరారు కాగా, నలుగురు మహిళలు పట్టుబడ్డారు. వారిని సుల్తానాబాద్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మండలంలోని గర్రెపల్లి గ్రామంలోని నీరుకుళ్ల రోడ్డులో ఉన్న రైతు వేదిక సమీపంలో ఓ కుటుంబం ఊరికి వెళ్లింది. ఇల్లు తాళం వేసి ఉండడాన్ని గమనించిన నలుగురు మహిళలు, ఓ పురుషుడు గల బృందం మంగళవారం మధ్యాహ్నం ఇంట్లో జొరబడి సామాన్లను మూటగట్టారు. ఇత్తడి వెండి సామానుతో పాటు కొంత నగదు, వెండి సామాను కూడా ఉన్నట్లు తెలుస్తోంది. దొంగల అలికిడి విన్న పక్కింటి వ్యక్తి అప్రమత్తమై మరికొందరిని చేరదీసి సదరు దొంగలను ఇంట్లో ఉంచి పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు వచ్చి నలుగురు మహిళా దొంగలను పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారిస్తున్నారు.

వృద్ధురాలి ఆభరణాల చోరీ

● పని ఇప్పిస్తానని తీసుకెళ్లిన మహిళ ఘాతుకం

జ్యోతినగర్, అక్టోబరు 8 : పని ఇప్పిస్తానంటూ ఓ వృద్ధురాలిని తీసుకెళ్లిన మహిళ కత్తితో దాడి చేసి ఆభరణాలను ఎత్తుకెళ్లింది. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో ఈ ఘటన జరిగింది. పీకే రామయ్య కాలనీకి చెందిన అనాథ అయిన నిర్మల మండల్(60) ఇళ్లలో పనులు చేస్తూ జీవిస్తోంది. గోదావరిఖనిలో పని ఉందని నిర్మలను సోమవారం అదే కాలనీకి చెందిన అశ్వినితాండి అనే మహిళ తీసుకొని వెళ్లింది. రోజంతా గోదావరిఖనిలో తిప్పి రాత్రి సమయంలో తిరిగి పీకే రామయ్య కాలనీకి తీసుకువచ్చింది. నిర్మల నగలను ఎత్తుకెళ్లాలని ముందే పథకం వేసిన అశ్విని కాలనీశివారులోని చెట్ల పొదల్లోకి తీసుకెళ్లి కత్తితో దాడి చేసింది. ఆమె చెవులకున్న 2 తులాల కమ్మలు(గంటీలు), కాళ్లకు ఉన్న వెండి కడియాలను ఎత్తుకెళ్లింది. దాడిలో స్పృహ కోల్పోయిన వృద్ధురాలు చనిపోయిందని భావించిన అశ్విని అక్కడినుంచి వెళ్లి పోయింది. మంగళవారం ఉదయం స్పృహలోకి వచ్చిన నిర్మల తన ఇంటికి వెళ్లగా కాలనీవాసులు గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాలనీవాసుల సమాచారం మేరకు రామగుండం సీఐ టి.ప్రవీణ్ కుమార్, ఎన్టీపీసీ ఎస్‌ఐ సతీష్ ఆసుపత్రికి వెళ్లి విచారించారు. మెజిస్ట్రేట్ సమక్షంలో వృద్ధురాలి వాంగ్మూలం నమోదు చేశారు. కాలనీకి చెందిన పసుల ప్రకాష్ ఫిర్యాదు మేరకు అశ్వినిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ సతీష్ తెలిపారు.

గోదావరి నుంచి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

ఫైటింక్లయిన్‌కాలనీ, అక్టోబరు 8: గోదావరిఖని శివారు గోదావరి నది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను గోదావరిఖని టూటౌన్ పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం స్వాగత్ ఫంక్షన్ హాల్ ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ఏపీ 15టీ 0742 స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్ పాషారాజ్ మహమ్మద్‌ను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్ గోదావరిఖనికి చెందిన అన్నరపు శ్రీకాంత్‌రెడ్డికి చెందినదిగా పోలీసులు తెలిపారు. అక్రమంగా గోదావరి నది నుండి ఇసుకను తరలించి బయట అధిక ధరకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నట్టు పోలీసులు తెలిపారు. డ్రైవర్‌తో పాటు ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు పేర్కొన్నారు.

ఒకే వ్యక్తికి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు

సైదాపూర్, అక్టోబరు 8 : సైదాపూర్ మండలంలోని వెన్నంపల్లి గ్రామానికి చెందిన మొలుగూరి కిరణ్‌కుమార్ ఏకంగా మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు. ఇది వరకే గురుకుల ఫలితాలలో జోన్ మూడులో 2వ ర్యాంక్‌తో సోషల్ టీజీటీ సాధించి వీణవంక గురుకులంలో ఉపాధ్యాయు డిగా పనిచేస్తున్నాడు. గత నెలలో టీఎస్‌పీఎస్సీ ప్రకటించిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఫలితాలలో 357 ర్యాంకు సాధించి ఉద్యోగానికి ఎంపికయ్యాడు. డీఎస్సీ ఫలితాలలో జిల్లాలో 16వ ర్యాంక్‌తో సోషల్ స్కూల్ అసిస్టెంట్ సాధించాడు. మూడు ఉద్యోగాలు సాధించిన కిరణ్ కుమార్‌ను పలువురు అభినందించారు.


మొలుగూరి కిరణ్ కుమార్

రూ.6,650 పలికిన పత్తి ధర

జమ్మికుంట, అక్టోబరు 8 : జమ్మికుంట వ్యవ సాయ మార్కెట్‌లో క్వింటాల్ పత్తి ధర రూ.6,650 పలికింది. మంగళవారం మార్కెట్ యార్డుకు 45మంది రైతులు 253 క్వింటాళ్ల విడి పత్తి, 25మంది రైతులు 61క్వింటాళ్ల గోనె సంచుల్లో విక్రయానికి తీసుకువచ్చారు. ప్రైవేట్ ట్రేడర్స్ బహిరంగ వేలం పాట ద్వారా గరిష్ఠ ధర రూ.6,650, కనిష్ఠ ధర రూ.5,900 చెల్లించి పత్తి కొనుగోళ్లు చేపట్టారు. సద్దుల బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా ఈ నెల 10వ తేదీ నుంచి 13వరకు మార్కెట్‌కు సెలవులు ఉన్నాయని, తిరిగి 14వతేదీ నుంచి మార్కెట్ యార్డు లో పత్తి కొనుగోళ్లు జరుగుతాయని, రైతులు సహకరించాలని మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి రుద్రాక్షల మల్లేశం తెలిపారు.

హత్యాయత్నం కేసులో రెండేళ్ల జైలు శిక్ష

జగిత్యాల క్రైం, అక్టోబరు 8 : కుటుంబ కలహాలు, పాత పగలు మనసులో పెట్టుకుని హత్యాయత్నానికి పాల్పడిన కేసులో ఒకరికి రెండేళ్ల జైలు శిక్షతో పాటు రూ. 500 జరిమానా విధిస్తూ జగిత్యాల కోర్టు అసిస్టెంట్ సెషన్స్ న్యాయాధికారి ప్రసాద్ మంగళవారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం జగిత్యాల జిల్లాలోని బుగ్గారం మండలం గోపులాపూర్ గ్రామానికి చెందిన రొండ రవీందర్, మాణిక్యం అనే ఇద్దరి సోదరుల మధ్య ఆస్తి, కుటుంబ కలహాలు జరుగుతున్నాయి. రొండ రవీందర్-సుజాత దంపతులు ఇంట్లో భోజనం చేస్తున్న సమయంలో పాత పగలు మనసులో పెట్టుకుని రొండ మాణిక్యం కత్తితో సుజాతపై హత్యాయత్నానికి పాల్పడ్డాడు. బాధితుడు 2018 ఫిబ్రవరి 21న బుగ్గారం పోలీసులకు ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై మధుకర్ కేసు నమోదు చేశారు. కోర్టు డ్యూటీ అధికారి శ్రీధర్ సరైన సాక్ష్యలను కోర్టులో ప్రవేశ పెట్టారు. అదనపు పీపీ మురళి కేసు వాదించగా నేరం రుజువు కావడంతో ముద్దాయి మాణిక్యంకు జైలు శిక్ష విధిస్తూ న్యాయాధికారి తీర్పునిచ్చారు.

ఒంటిపై డీజిల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం


కొడిమ్యాల, అక్టోబరు 8 : మండల కేంద్రానికి చెందిన నాంపల్లి చంద్రయ్య మంగళవారం ఒంటిపై డీజిల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన మండల కేంద్రంలోని అంగడి బజారులో చోటు చేసుకుంది. ఇది గమనించిన సమీప ప్రజలు వచ్చి అడ్డుకుని పోలీసులకు సమాచారం అందించారు. కొడిమ్యాల ఎస్సై సందీప్ తెలిపిన వివరాల మేరకు నాంపల్లి చంద్రయ్య అతని అన్ననాం పల్లి రాజేశంకు ఆస్తుల పంపకాల విషయంలో గొడవలు జరుగుతున్నాయి. ఆస్తుల పంపకాల విషయమై చంద్రయ్య కులసంఘ పెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టుకున్నారు. అతని అన్న, కుల పెద్దలు చంద్రయ్యను తమ వద్దకు రావద్దని సూచించినట్లు తెలిపారు. చంద్రయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కాత్యాయని రూపంలో అమ్మవారి దర్శనం

ఐరావత్ వాహనంపై స్వామి వారల ఊరేగింపు


ఐరావత్ వాహనంపై శ్రీ యోగ, ఉగ్ర నరసింహ స్వామి వారల సేవలు ఊరేగింపు


ధర్మపురిలో..


వేములవాడలో

ధర్మపురి, అక్టోబరు 8 : ధర్మపురి లక్ష్మీ నృసింహ స్వామి అనుబంధ శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆలయంలో దేవి నవరాత్రోత్సవాలు ఆరవ రోజు మంగళవారం వైభవంగా నిర్వహించారు. అమ్మవారలు ఆకు పచ్చని రంగు చీరెలో, మల్లెపూలు, బిల్వపత్రి దండలు ధరించి కాత్యాయని రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చింది. మూల నక్షత్రం సందర్భంగా సరస్వతి పూజ, పుస్తక పూజలు నిర్వహించారు. అంతకు ముందు స్థానిక శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి, శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాల్లో ఆలయ వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ, పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ, సామవేద పండితులు ముత్యాలశర్మ ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం లక్ష్మీ నరసింహ స్వామివారల ఊరేగింపు సేవ ఐరావత్ వాహనంపై పుర వీధుల గుండా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, పాల్గొన్నారు.

వేములవాడలో..

వేములవాడ కల్చరల్, అక్టోబరు 8 : దేవి నవరాత్రోత్స వా ల్లో భాగంగా వేములవాడ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం లో అమ్మవారు మంగళవారం కాత్యాయని అలంకారంలో దర్శనమించ్చారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయ అర్చ కులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. మరోవైపు మంగళవారం సద్దుల బతుకమ్మ సందర్భంగా ఆలయాన్ని వివిధ రకాలతో పూలతో అందంగా అలంకరించారు.

బతుకమ్మ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కరీంనగర్ కల్చరల్, అక్టోబరు 8: లేక్ పోలీస్ స్టేషన్ సమీపంలోని మానేరు డ్యాం కట్టపై గల బతుకమ్మల నిమజ్జన ఏర్పాట్లను మంగళవారం ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ సునీల్‌రావు, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్‌తో కలిసి పరిశీలించారు. రోడ్లు, సానిటేషన్, ట్రాఫిక్, జలాశయం వద్ద జాగ్రత్తలు, లైటింగ్, త్రాగునీరు, శాంతి భద్రతలు, వైద్య సేవలు, అంబులెన్స్, క్రేన్‌ల ఏర్పాటు వంటి అంశాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చొప్పరి జయశ్రీ, దిండిగాల మహేశ్ పాల్గొన్నారు.

మౌంట్ పతాల్సు పర్వతాన్ని అధిరోహించిన విద్యార్థులు



మౌంట్ పతాల్సు పర్వతంపై విద్యార్థులు

కరీంనగర్ అర్బన్/తిమ్మాపూర్, అక్టోబరు 8: హిమాచల్‌ప్రదేశ్ మనాలిలోని 14,600 అడుగులు కలిగిన మౌంట్ పతాల్సు పర్వతాన్ని సోమవారం కరీంనగర్‌కు చెందిన తెలంగాణ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ కానిస్టేబుల్ లెంకల మహిపాల్‌రెడ్డి సారథ్యంలో శ్రీచైతన్య డిఫెన్స్ స్పోర్ట్స్ అకాడమికి చెందిన 40మంది విద్యార్థిని విద్యార్థుల బృందం అధిరోహించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్, పోలీస్ డిపార్ట్‌మెంట్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'సె నో టూ డ్రగ్స్' అనే నినాదంతో మాదకద్రవ్యాల పట్ల అవగాహన అందించే దిశగా పర్వతాన్ని అధిరోహించారు. ఈ బృందాన్ని కరీంనగర్ ఎక్సైజ్ డిప్యూటి కమీషనర్ డేవిడ్ రవికాంత్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ పి శ్రీనివాసరావు, కరీంనగర్ హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ అసోసియేషన్ అధ్యక్షులు పులి నగేష్‌లు అభినందనలు తెలిపారు.

'చలో కలెక్టరేట్'ను జయప్రదం చేయండి

హుజూరాబాద్, అక్టోబరు 8: ఎస్సీ వర్గీకరణ చట్టం చేసే వరకు తెలంగాణలో ఎటువంటి ఉద్యోగాలు భర్తీ చేయరాదని డిమాండ్ చేస్తూ బుధవారం నిర్వహించే చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపు నిచ్చారు. మంగళవారం హుజూరాబాద్‌లో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో జాతీయ ఉపాధ్యక్షుడు రామచంద్రం మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టం చేయాలన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్, వసంత్, శేఖర్, రాజు, సమ్మయ్య, రామ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ కాలువలో పేరుకుపోయిన చెత్త తొలగింపు

కరీంనగర్ రూరల్, అక్టోబరు 8: కరీంనగర్ రూరల్ మండలంలోని ఎస్సారెస్పీ డి-94 కాలువలో పేరుకుపోయిన చెత్త చెదారాన్ని తన స్వంత ఖర్చులతో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ తొలగింపజేశారు. చెత్త పేరుకుపోవడంతో ఆయకట్టుకు సాగునీరు అందక ఇబ్బంది పడిన రైతులు, ఈ విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే స్పందించి రైతులకు నీటిని అందించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని బీజేపీ శ్రేణులకు సూచించారు. దీంతో కాల్వలో పేరుకుపోయిన చెత్త,చెదారాన్ని తొలగించే పనులను బీజేపీ నేతలు తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, మాడిశెట్టి సంతోస్‌కుమార్, పాదం వివరాజ్, అనుముల మహేందర్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ తన స్వంత ఖర్చుతో కాలువను శుభ్రం చేయించాడని తెలిపారు.

'ఆడపడుచుల పండుగ బతుకమ్మ'

కరీంనగర్ కల్చరల్, అక్టోబరు 8: తెలంగాణ ఆడపడుచుల పండుగ బతుకమ్మ అని అడిషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్ అన్నారు. మంగళవారం ఫిలింసొసైటీ ఆధ్వర్యంలో కరీంనగర్ ఫిలింభవన్‌లో జరిగిన బంగారు గౌరమ్మ పాటల ప్రదర్శన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకయైన బతుకమ్మ పండుగను అందరూ ఘనంగా జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. కఫిసొ అధ్యక్షుడు పొన్నం రవిచంద్ర మాట్లాడుతూ కరీంనగర్ నుంచి బతుకమ్మ పాటలను చాలా మంది నిర్మించారని అన్నారు. కల్యాణం శ్రీనివాస్, మధుప్రియ, కలర్ సత్తన్న, సల్వాజి ప్రవీణ్, సుపథక్రియేషన్స్ పొన్నం రవిచంద్ర బృందాల సభ్యులు రూపొందించిన బతుకమ్మ పాటలను ప్రదర్శించారు.కార్యక్రమంలో మాడిశెట్టి గోపాల్, బంగారు గౌరమ్మ సమన్వయ కర్త, కఫిసొ మహిళా ప్రతినిధి మునిపెల్లి ఫణిత పాల్గొన్నారు.

'హైదరాబాద్ నగరాన్ని కాపాడేందుకే హైడ్రా'

సుభాష్‌నగర్, అక్టోబరు 8: హైదరాబాద్ నగరాన్ని కాపాడేందుకే ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసిందని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొరవి వేణుగోపాల్ అన్నారు. మంగళవారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

రైస్ మిల్లర్ల సమస్యలను పరిష్కరించండి



కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి వినతిపత్రం ఇస్తున్న జిల్లా రా రైస్ మిల్లర్స్ ప్రతినిధులు

కరీంనగర్ టౌన్/శంకరపట్నం, అక్టోబరు 8: రైస్ మిల్లర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా రా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్‌ను కోరారు. మంగళవారం కరీంనగర్‌లో అసోసియేషన్ ప్రతినిధులు కేంద్ర మంత్రిని, కలెక్టర్ పమేలా సత్పతిని వేర్వేరుగా కలిసి వినతిపత్రాలను సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం మిల్లింగ్‌లో విద్యుత్ చార్జీలు, ఆపరేటర్ చార్జీలు, హమాలీ చార్జీలు పెరగడం, మిల్లుల్లో కొత్తగా సార్టెక్స్ ఎఫ్ఆర్‌కె తదితర మిషనరీ వాటి వల్ల ధాన్యం మిల్లింగ్‌లో భారీ ఖర్చు వస్తుందని అన్నారు. ధాన్యం మిల్లింగ్‌కు క్వింటాల్‌కు 150 రూపాయలు చార్జి ఇవ్వాలని, ధాన్యం దిగుమతిలో తేమశాతాన్ని 14శాతానికి తగ్గించాలని వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు. కార్యక్రమంలో రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పోచమ్మల ప్రవీణ్‌కుమార్, జాయింట్ సెక్రెటరీ ఐలయ్య జిల్లా అధ్యక్షుడు టి.సురేశ్, ప్రధాన కార్యదర్శి వంగ జనార్ధన్, కోశాధికారి రమేష్, వైస్ ప్రెసిడెంట్ తిరుపతిగౌడ్, కార్యవర్గసభ్యులు రాజేందర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

బల్దియా కార్మికులకు పెంచిన వేతనాలు అమలు చేయించండి

కరీంనగర్ టౌన్, అక్టోబర్ 8: నగరపాలక సంస్థలో పనిచేస్తున్న పారిశుధ్య నీటి నిర్వహణ, హరితహారం, లైటింగ్, మినిస్టీరియల్ ఉద్యోగులు, డ్రైవర్లు, లోడర్లకు కేంద్ర ప్రభుత్వం పెంచిన కనీస వేతనాలు అమల య్యేలా చూడాలని కరీంగనర్ మున్సిపల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను కోరింది. ఈమేరకు ఆ యూనియన్ అధ్యక్షుడు జి.సంపత్ ఆధ్వర్యంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి.శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రాకేశ్, జాయింట్ సెక్రటరీలు కాంపెల్లి సుమన్, అనిల్‌కుమార్, గాజుల రాజేశ్వరి, రాయమల్లు, రమేశ్‌లు మంగళవారం నగరంలో కేంద్రమంత్రి సంజయ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. విధి నిర్వహణలో కార్మికులకు వెంటనే వైద్య సహాయం అందేందుకు మున్సిపల్‌కు ఒక అంబులెన్సును, కార్మికుల కోసం ప్రత్యేకంగా ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేయించాలని వారు కేంద్ర మంత్రిని కోరారు.

క్రీడా దుస్తులు పంపిణీ

కరీంనగర్ స్పోర్ట్స్, అక్టోబరు 8: నగరంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్టేడియంలో మంగళవారం జిల్లా హ్యాండ్‌బాల్ మహిళల జట్టుకు హమ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ధనపురి సాగర్ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ నెల 9 నుంచి 11 వరకు రంగారెడ్డి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ హ్యాండ్‌బాల్ పోటీలలో పాల్గొనే మహిళ క్రీడాకారులకు క్రీడా దుస్తులను అందించారు. ఈ సందర్భంగా ధనపురి సాగర్ మాట్లాడుతూ తమ సంస్థ కార్యదర్శి గోరూరి శ్రీధర్‌రెడ్డి సహాయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించి విజేతలుగా నిలవాలన్నారు. ప్రతి ఒక్కరు చదువుతోపాటు ఏదో ఒక క్రీడలో ప్రావీణ్యత సాధించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా హ్యాండ్‌బాల్ అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి బసరవేని లక్ష్మన్, సభ్యులు ప్రభాకర్, వేణుగోపాల్‌శర్మ, రమణ, పీడీ శ్రీనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ పోటీల్లో కోరా జాన్సన్ విద్యార్థినుల ప్రతిభ



విద్యార్థినులను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

కరీంనగర్ స్పోర్ట్స్, అక్టోబరు 8: ఉమ్మడి జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి సీనియర్స్ బాలుర, బాలికల పోటీల్లో కోరా జాన్సన్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు యోగేశ్వరి, సాయి శరణ్యలు ప్రతిభ చూపారు. రంగారెడ్డిలో జరిగే సీనియర్స్ రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులను పాఠశాల చైర్మన్ మహిపాల్‌రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డిలు అభినందించారు. విద్యార్థులకు క్రీడల్లో తగిన శిక్షణ ఇచ్చిన పీఈటీ దుర్గారాజుని కోరా పాఠశాల చైర్మన్, డైరెక్టర్లు అభినందించారు.

రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ

భగత్‌నగర్, అక్టోబరు8: కొత్తపల్లి మండలంలోని నాగుల మల్యాల-నర్సింగాపూర్ రోడ్డు నిర్మాణపనులకు మంగళవారం ఎమ్మెల్యే గంగుల కమలాకర్ భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో పిల్లి మహేష్, తిరుపతి నాయక్, రెడ్డవేణి మధు, ఉప్పు రాజశేఖర్, దావ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ వేడుకలు



బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎస్ఈ గంగాధర్

గణేశ్‌నగర్, అక్టోబరు8: టీజీ ఎన్పీడీసీఎల్ కరీంనగర్ సర్కిల్ కార్యాలయం ఆవరణలో మహిళా విద్యుత్ ఉద్యోగులు బతుకమ్మ ఆడారు. ఎస్ఈ వడ్లకొండ గంగాధర్ బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. కార్యక్రమంలో డీఈలు విజయేందర్‌రెడ్డి, జే రాజం, ఎం తిరుపతి, ఎస్ లక్ష్మారెడ్డి, చంద్రమౌళి, గోపికృష్ణ, ఎస్సే ఓ రాజేశం, ఏవోలు, ఏడీలు, లావణ్య, స్వప్న, తులసి, శ్రీమతి, నిర్మల, రాణి, సంపూర్ణ, నవ్య, సరస్వతి పాల్గొన్నారు.

●కరీంనగర్ కల్చరల్: మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జడ్పీ క్వార్టర్స్‌లోని వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌లో బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి సరస్వతి, సీడీపీవోలు సబిత, శ్రీమతి, సుగుణ, కస్తూరి పాల్గొన్నారు.

చేనేత వస్త్రాలను ధరించి కార్మికులకు చేయూతనివ్వాలి

కరీంనగర్ టౌన్, అక్టోబర్ 6: దేశంలో వ్యవసాయం తర్వాత అత్యధికంగా ఉపాధి అవకాశాలను చేనేత రంగం కల్పిస్తోందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఇక్కత్ వస్త్రాల ప్రదర్శన, అమ్మకం స్టాల్స్‌ను కలెక్టర్ సందర్శించి, చీరలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేనేత ఉత్పత్తులు నాణ్యతగా ఉంటాయని పేర్కొన్నారు.

ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించి ఆ రంగంపై ఆధారపడి జీవిస్తున్న చేనేత కార్మికులకు చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ లక్ష్మికిరణ్ తదితరులు ఉన్నారు.

కరుణించు... కాత్యాయనీ మాత



మహాశక్తి ఆలయంలో అమ్మవారికి తామర పువ్వులతో అలంకరణ

కరీంనగర్ కల్చరల్, అక్టోబరు 8: నగరంలోని చైతన్యపురి మహాశక్తి దేవాలయంలో కాత్యాయని రూపంలో ఉన్న మహాలక్ష్మీదేవికి పూజలు జరిపి నాణాలతో, తామరపూలతో విశేష అలంకరణ చేశారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్, కుటుంబసభ్యులు, పాల్గొన్నారు. యజ్ఞవరాహక్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంతోష్‌నగర్‌లో దుర్గా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంటపం వద్ద ఎంఎల్‌ఏ గంగుల కమలాకర్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మేయర్ సునీల్‌రావు, నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, కార్పొరేటర్ వంగపల్లి రాజేందర్‌రావు పాల్గొన్నారు. భగత్‌నగర్ శివాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంటపం వద్ద ఎంఎల్‌ఏ గంగుల కమలాకర్, మేయర్ సునీల్‌రావు పాల్గొన్నారు.

●కరీంనగర్ రూరల్: కరీంనగర్ మండలం నగునూర్ గ్రామంలోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో దుర్గాభవానీ నవరాత్రోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. దుర్గాభవానీ అమ్మవారు ఇంద్రాణి అలంకరణలో ఐరావత వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆయల ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ వంగల లక్ష్మణ్ పాల్గొన్నారు.

బతుకమ్మ పండుగను వైభవంగా నిర్వహించాలి



కమాన్‌పూర్‌లో చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

రామడుగు,అక్టోబరు 8: బతుకమ్మ పండుగను వైభవంగా నిర్వహించుకునేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశించారు. మండల కేంద్రంలోని నర్సింగరావు చెరువు వద్ద బతుకమ్మ పండుగ ఏర్పాట్లను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ వేడుకల్లో ఎలాంటి లోటుపాట్లు రాకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీవోను ఆదేశించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మరవేణి తిరుపతి ముదిరాజ్, గోపాల్‌రావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల, జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్, ఎస్ఐ శేఖర్, మాజీ ఎంపీపీ వీర్ల నర్సింగరావు, బాపురాజ్ ఉన్నారు.

● గంగాధర: పూల పండుగ బతుకమ్మను ఆడపడుచులు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మంగళవారం గంగాధర మండల మధురానగర్, గంగాధరలో బతుకమ్మ నిమజ్జన వేడుకలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చెరువులు, కాలువలు, కుంటల వద్ద ప్రత్యేకంగా లైటింగ్ ఏర్పాటు చేసి పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అనుపమ, ఎంపీడీవో జనార్ధన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్ విండో ఉపాధ్యక్షుడు వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెంచాల చందు తదితరులు పాల్గొన్నారు.

● చొప్పదండి: పట్టణంలోని బతుకమ్మ నిమర్జనం ఏర్పాట్లను ఎంఎల్‌ఏ మేడిపల్లి సత్యం మంగళవారం పరిశీలించారు. అనంతరం చొప్పదండిలోని పాత హనుమాన్ దేవాలయం దగ్గర బోర్ వేయడానికి భూమి పూజ చేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన హైమాక్స్ లైట్లను ప్రారంభించారు. చొప్పదండి పట్టణంలోని దుర్గాదేవి మండపాలను దర్శించుకుని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా చంద్రమోహన్

జమ్మికుంట, అక్టోబరు 8: జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారంకు చెందిన పైడిపల్లి చంద్రమోహన్ పీఆర్‌టియూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మంగళవారం ఎన్నికయ్యారు. ఈ నెల 7,8వ తేదీల్లో హైదరాబాద్‌లో జరిగిన 35వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో చంద్రమోహన్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షులు కర్రు సురేష్, ప్రధాన కార్యదర్శి గుండు కృష్ణమూర్తిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా తపాలా వారోత్సవాలు

హుజూరాబాద్, అక్టోబరు 8: హుజూరాబాద్ పట్టణంలోని తపాలా కార్యాలయంలో మంగళవారం తపాలా శాఖ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ నెల 7నుంచి 11 వరకు దేశమంతటా నిర్వహించే తపాలా వారోత్సవాల్లో భాగంగా జాతీయ ఫిలాటెలీ దినోత్సవాన్ని జరుపుకున్నారు. అనంతరం విద్యార్థులకు ఫిలాటెలీ పరీక్షలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ సూపరింటెండెంట్ మోహన్, పోస్టు మాస్టర్ అమర్నాథ్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

దళితబంధు నిధులు విడుదల చేయండి

జమ్మికుంట రూరల్, అక్టోబరు 8: హుజూరాబాద్ నియోజకవర్గంలో రెండవ విడుత దళితబంధు నిధులు విడుదల చేయాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డికి మాజీ జడ్పీటీసీ సభ్యుడు డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ మంగళవారం రిజిస్టర్ పోస్టు ద్వారా వినతిపత్రం పంపించారు. నియోజకవర్గం పరిధిలోని దళితబంధు లబ్ధిదారులకు రెండో విడుత నిధులు తక్షణమే మంజూరు చేసి వారిని ఆదుకోవాలని కోరారు.

ఓటరులిస్టులో మార్పులు, చేర్పులు లేకుండా చూసుకోవాలి



నాయకులతో మాట్లాడుతున్న ఆర్డీవో రమేష్‌బాబు

హుజూరాబాద్, అక్టోబరు 8: ఓటరు లిస్టులో మార్పులు, చేర్పులు లేకుండా చూసుకోవాలని హుజూరాబాద్ ఆర్డీవో రమేష్‌బాబు అన్నారు. మంగళవారం హుజూరాబాద్ కేసీ క్యాంపులోని ఆర్డీవో కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ రాజకీయ పార్టీ నాయకులతో ఓటర్ లిస్టు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రమేష్‌బాబు మాట్లాడుతూ ఒకే కుటుంబానికి సంబంధించిన ఓటర్లు వివిధ బూత్‌లో ఉంటే వారిని ఒకే బూత్‌లో ఉండే విధంగా బీఎల్వోలు ఇంటింటికి వెళ్లి సర్వే చేయాలన్నారు.వివిధ పార్టీల నుంచి ఓటర్ లిస్టులపై వచ్చిన అభ్యంతరాలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు సొల్లు బాబు, తూర్పాటి రాజు, కొప్పుల శంకర్, రాజేష్, శ్రీనివాస్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణాదేవి రూపంలో అమ్మవారు



ధర్మరాజుపల్లిలో అమ్మవారు

హుజూరాబాద్‌రూరల్, అక్టోబరు 8: శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని ధర్మరాజుపల్లి గ్రామంలో చావడి ఆవరణలో ఏర్పాటు చేసిన అమ్మవారు మంగళవారం అన్నపూర్ణదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. కాట్రపల్లిలో మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గూడ అనిల్‌రెడ్డి, నిమ్మ తిరుపతి, వంగపండ్ల సమ్మయ్య, సముద్రాల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

● రామడుగు: మండలంలోని అన్ని గ్రామాల్లో దుర్గాదేవి మండపాల్లో మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామంలోని దుర్గాదేవి మండపంలో అర్చకులు గుండి రాజేశ్వరశర్మ, డింగి రమణాచార్యుల వేదమంత్రోచ్ఛరణల మధ్య కుంకుమ పూజ ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ ఎడవెల్లి నరేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడాల తిరుమల, మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు వీర్ల నర్సింగరావు, జవాజి హరీష్, పిండి సత్యనారాయణరెడ్డి, తడగొండ హనుమంతు, నేరేళ్ల ఆంజనేయులుగౌడ్, కొలిపాక కమలాకర్, అజయ్, సాయికుమార్, భూమయ్య తదితరులు ఉన్నారు.

మేయర్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు

కరీంనగర్, అక్టోబరు 8: కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ సునీల్‌రావుపై కరీంనగర్ టూటౌన్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు సీఐ విజయ్ కుమార్ తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్‌లోని 44వ డివిజన్‌లో వివిధ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని ఆ డివిజన్ కార్పొరేటర్ మెండి శ్రీలత కొద్దిరోజుల క్రితం మేయర్‌ను కోరింది. ఈ సందర్భంగా మేయర్ తనను కులం పేరుతో దూషించాడని మెండి శ్రీలత కోర్టును ఆశ్రయించింది. కోర్టు ఆదేశాల మేరకు మంగళవారం టూ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గణేశ్‌నగర్, అక్టోబరు 8: నగరంలో బుధవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు వివిధ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్ వన్, కరీంనగర్ రూరల్, ఏడీఈలు సాయినేని నరేందర్, కొలుపుల రాజులు తెలిపారు. హౌసింగ్‌బోర్డు సబ్‌స్టేషన్ వాటర్‌వర్క్స్, హౌసింగ్‌బోర్డు కాలనీ, వరాహస్వామి దేవాలయం రోడ్డు, మారుతినగర్ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 12గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు 3ఫేజ్ విద్యుత్ సరఫరా నిలిపివేయు ప్రాంతాలు నగునూరు, ఆర్నకొండ, రుక్మాపూర్, కాట్నపల్లి. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని వారు కోరారు.

ఎస్సారార్ కళాశాల ప్రిన్సిపాల్‌గా రామకృష్ణ

గణేశ్‌నగర్, అక్టోబరు 8: ఎస్సారార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కరీంనగర్ ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్ కలువకుంట రామకృష్ణను నియమిస్తూ కళాశాల కమిషనర్ దేవసేన మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులు అందుకున్న రామకృష్ణ కళాశాలలో పదవీ బాధ్యతలు స్వీకరించారు.

మాజీ మేయర్ శంకర్ జన్మదిన వేడుకలు

కరీంనగర్ టౌన్, అక్టోబర్ 8: మాజీ మేయర్ డి.శంకర్ జన్మదిన వేడుకలను కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఆయన నివాసంలో కేక్ కట్ చేయించారు. ఈకార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లపు రమేష్, కార్పొరేటర్లు చాడగొండ బుచ్చిరెడ్డి, సరిళ్ల ప్రసాద్, నేతికుంట యాదయ్య, పిట్టల శ్రీనివాస్, అర్బన్ బ్యాంకు మాజీ చైర్మన్ కర్ర రాజశేఖర్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు, మాజీ కోఆప్షన్ సభ్యుడు కన్న కృష్ణ పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదు చేపట్టాలి

కరీంనగర్ టౌన్, అక్టోబర్ 8: ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా కరీంనగర్‌లో అత్యధిక సంఖ్యలో పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను చేపట్టాలని బీజేపీ కిసాన్‌మోర్చా జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పొల్సాని సుగుణాకర్ రావు కార్యకర్తలను కోరారు. మంగళవారం ఆయన నివాసంలో పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియపై చర్చించేందుకు ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. కార్యక్రమంలో నాయకులు బేతి మహేందర్‌రెడ్డి, దుర్గం మారుతి, గంప జగన్, ఆనంద్, బ్రహ్మం, ములుగూరి కిశోర్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

రుద్రమ సాహితీ స్రవంతి కార్యవర్గం

కరీంనగర్ కల్చరల్, అక్టోబరు 8: మహిళా చైతన్య వేదిక, జాతీయ సాహిత్య సాంస్కృతిక సంస్థ రుద్రమ సాహితీ స్రవంతి కార్యవర్గాన్ని మంగళవారం కరీంనగర్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షురాలిగా అడువాల సుజాత, న్యాయ సలహాదారుడిగా ఎర్రం రాజారెడ్డి, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా చిందం అంకారపు సునీత, నేరెళ్ల శోభారాణి, ఉపాధ్యక్షులుగా పుప్పాల చైతన్య, పబ్బ జ్యోతీలక్ష్మి, కోశాధికారిగా కట్ట రూప్సీరెడ్డి, ప్రచార కార్యదర్శిగా పెనుగొండ సరసిజ, సహ కార్యదర్శులుగా సిరిపురం వాణీశ్రీ, నీలగిరి అనిత, కోరుకంటి శశికిరణ్మయి, సలహాదారులుగా రేగులపాటి విజయలక్ష్మి, నామని సుజనాదేవి, అనంతోజు పద్మశ్రీ, సభ్యులుగా చెరుకు ప్రభావతి, తోట నిర్మలారాణి, రామానుజం సుజాత, పత్తెం వసంత, అనితాదేవిలను ఎన్నుకున్నారు.

స్టేట్ లిటరసీ అవార్డు అందుకున్న 'అన్నవరం'

కరీంనగర్ కల్చరల్, అక్టోబరు 8: కరీంనగర్‌కు చెందిన కవి అన్నవరం దేవేందర్ బీసీ లిటరసీ ఫెస్టివల్-2014లో భాగంగా బీసీ రైటర్స్ వింగ్ సంస్థ 'స్టేట్ లిటరసి అవార్డు-2024' అందుకున్నారు. మంగళవారం హనుమకొండ, హంటర్‌రోడ్‌లోని సత్యం కన్వెన్షన్ హాల్లో అవార్డును శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ చింతం ప్రవీణ్ చేతుల మీదుగా స్వీకరించారు.

మున్సిపల్ కార్మికులకు కంటి పరీక్షలు

జమ్మికుంట రూరల్, అక్టోబరు 8: జమ్మికుంట మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో మంగళవారం కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు హాజరయ్యారు. 34మంది కార్మికులకు కంటి పరీక్షలు జరిపి, కాటరాక్ట్, కంటి పొరల సమస్యలు ఉన్న వారిని గుర్తించి ఆపరేషన్ కొరకు రెఫర్ చేశారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, డాక్టర్ చందన, కౌన్సిలర్ దిడ్డి రాము, మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దారిని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

శంకరపట్నం, అక్టోబరు 8: మండలంలోని అర్కండ్ల వాగును ఆనుకొని పొలాలకు వెళ్లే దారిని ధ్వంసం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని అధికారులను బాధిత రైతులు కోరారు. బాధిత రైతులు మాట్లాడుతూ వాగు పక్క నుంచి పొలాలకు వెళ్లడానికి వేసిన పైపును ఓ మాజీ ప్రజాప్రతినిధి అండదండలతో కొందరు వ్యక్తులు కక్షపూరితంగా తొలగించారని ఆరోపించారు. వాగు నుం చి ఇదే దారి గుండా అక్రమంగా ఇసుక వారికి సరిపో యేంత తరలించి ఆ తర్వాత పొలాలకు వెళ్లకుండా దారిని ధ్వంసం చేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఏరియా ఆస్పత్రిలో బతుకమ్మ వేడుకలు

హుజూరాబాద్, అక్టోబరు 8: హుజూరాబాద్ ఏరియా ఆస్పత్రిలో మంగళవారం ముందస్తుగా బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి మహిళా వైద్యులు, సిబ్బంది రంగు రంగుల బతుకమ్మలను అందంగా పేర్చి పాటలు పాడుతూ ఆడారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ రాజేందర్‌రెడ్డి, ఆర్ఎంవో సుధాకర్‌రావు, ఏవో నారాయణరెడ్డి, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మోడల్‌స్కూల్ విద్యార్థులకు వృత్తి శిక్షణ

వీణవంక, అక్టోబర్ 8: మండలంలోని ముస్కుక తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులు వృత్తి విద్య శిక్షణలో భాగంగా కరీంనగర్ పట్టణంలోని ఓ హోటల్‌లో ఒకేషనల్ ట్రైనర్ బొడ్డుపల్లి లక్ష్మీకాంత్ పర్యవేక్షణలో సందర్శించారు.ఈ ట్రైనింగ్ వల్ల విద్యార్థులు నిజజీవితంలో సొంతంగా రాణించడానికి భవిష్యత్తులో ఉపయోగపడుతుందని తెలిపారు.

సౌండ్ సిస్టమ్ బహూకరణ

వీణవంక అక్టోబర్ 8: మండలంలోని లస్మక్కపల్లి గ్రామంలోని మహిళలకు సౌండ్ సిస్టమ్‌ను మాజీ గ్రామ ఉప సర్పంచ్ గెల్లు శ్రీనివాస్ బహూకరించారు. మహిళలు బతుకమ్మ కోలాటం ఆడుకునేందుకు వీలుగా తన వంతు సహాయం చేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.